18 వ వసంతంలోకి ...

సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

ఆదివారం 27 అక్టోబర్ 2024 పేజీలు : 9


## కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెల్లలి



### ఎంపి ఈటల రాజేందర్

కీసర, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26)ః కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని కీసర ఓఆర్ఆర్ ప్రక్కన మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామ చంద్రా రావు వ్యవసాయ క్షేత్రంలో, మేడ్చల్ మల్కాజగిరి జిల్లా సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీ ఈటల రాజేందర్ హాజరయ్యారు. మిగతా 3లో

## కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించిన సిఎం రేవంత్

### సీఎంకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు







కొడంగల్, అక్టోబరు 26 (మేజర్ న్యూస్): సీఎం రేవంత్‌రెడ్డి శనివారం కొడంగల్ నియోజకవర్గంలో పర్య టించారు. హైద రాబాద్ నుంచి హెలి క్యాప్టర్‌లో తాండూర్ రోడ్డులోని హెలిప్యాడ్ దగ్గరికి చేరుకున్న సీఎంకు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ తదితరులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

### ప్రజా పాలన సమస్యల పరిష్కారంలో

# ప్రభుత్వం విఫలం



### మహేశ్వరంలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోబరు 26): ప్రజల బాగోగులు పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం మండల ఎంపీడీవో సమవేశ మందిరంలో కళ్యాణ లక్ష్మీ షాదిముబారక్, సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంఫిణీ చేశారు. మిగతా 2లో



### బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో

# అటకెక్కిన పరిశుభ్రత

▶▶ మేయర్ సొంత డివిజన్లోనీ గుట్టలుగా చెత్త పేరుకుపోయింది

▶▶ అధికారుల నిర్లక్ష్యం వల్లే.. ▶▶ బీజేవైఎం అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి






బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 26):అధికారులు ఉత్త మాటలు కట్టిపెట్టి పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని భారతీయ జనతా పార్టీ బీ జే వై ఎం యువమోర్చా అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి అన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పరిశుభ్రత అటకెక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధమ పౌరురాలు మేయర్ సొంత డివిజన్లో కూడా గుట్టలు, గుట్టలుగా, చెత్త పేరుకు పోతుందని విమర్శించారు. మిగతా 2లో

### పరిగిలో ప్రైవేట్ ఆసుపత్రుల్లో

# తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తనిఖీ




★ 5 ఆసుపత్రులు సీజ్‌కు ఆదేశాలు

★ నకిలీ డాక్టర్లపై కేసులు తప్పనిసరి

★ తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఐఎంఏ ప్రెసిడెంట్ శ్రీకాంత్

పరిగి.మేజర్ న్యూస్ (అక్టోబర్ 26). విద్యార్హత లేకుండా నకిలీ వైద్యం చేస్తున్న ప్రైవేటు ఆసుపత్రులపై శనివారం తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారులు తనిఖీలు నిర్వ హించారు. మిగతా 3లో



# రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్‌గా వీర్లపల్లి నియామకం పట్ల హర్షాతిరేకాలు





నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటి చైర్మన్‌గా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నియామకం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.కృషి ,పట్టుదల, తెగింపు, ప్రజాసమస్యల పరిష్కారంలో ఎనలేని ఆత్మవిశ్వాసం కలిగిన వీర్లపల్లి శంకర్ హాయంలో రాష్ట్రంలోని ప్రభుత్వరంగ సంస్థలకు పూర్వవైభవం చేకూరుతుందని పలువురు కాంగ్రెస్ సీనియర్ నేతలు, వివిధ గ్రామాల కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆయన నందిగామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి అంచెలంచెలుగా ఎదిగిన వీర్లపల్లి సర్పంచ్‌గా గెలుపొందారని తెలిపారు. మూడు పర్యాయాలు ఉమ్మడి మండలాలకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారని వివరించారు. అంతేగాకుండ తాను సర్పంచ్ గా ఉన్నా రోజుల్లో తన రాజకీయ గురువు ఎమ్మెల్సీ దివంగత రాందేవ్‌రెడ్డిని ఒప్పించి నిలువ నీడలేని నిరుపేదలకు భూములు ఇప్పించి, ఇండ్లు నిర్మించి ఇచ్చిన ఘనత వీర్లపల్లి శంకర్‌దేనని సందర్భంగా స్థానికులు పేర్కొంటున్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించే వీర్లపల్లికి ఎల్లవేళలా షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలంతా బాసటగా నిలుస్తారన్నారు. షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిన ఈయన. శిథిలావస్థలో ఉన్న ఆ కళాశాలను అన్ని హంగులతో పున: నిర్మించడానికి పట్టుదలతో ముందుకు సాగుతున్నట్లు స్థానికులు వివరించారు. తెలంగాణా ఉద్యమనేత ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం ,మాజీ ఎమ్మెల్యేలు భీష్మ కిష్టయ్య, బక్కని నర్సింలు, చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలతో పాటు బిజెపి, బిఆర్ఎస్ ,బిఎస్పి , సిపిఎం, సిపిఐ పార్టీల నేతలు,స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల సమక్షంలో శంకుస్థాపన చేయడం చరిత్రలో సువర్ణ అధ్యాయం కొందుర్గ్ మండలంలో హైటెక్, అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు సీఎం రేవంత్ రెడ్డి చేత శంకుస్థాపన చేయించడం ఆయన పనితనానికి నిలువెత్తు నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు ఉద్ఘాటించారు. గ్రామీణ విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించేందుకు, వారిని ప్రోత్సహిస్తూ అన్ని మౌలిక వసతులను కల్పించిన ఘనత ఆయనదేనన్నారు. పార్టీలకతీతంగా అందరిని కలుపుకొని అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న వీర్లపల్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్‌గా నియమితులు కావడం హర్షణీయమని వారు పేర్కొన్నారు.

# పేదల పాలిట సంజీవని సీఎం సహాయ నిధి : షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కేశంపేట్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 26) గ్రామీణ పేదల ఆరోగ్యం పాలిట సంజీవనిలా సీఎం సహాయ నిధి పథకం తోడ్పాటును ఇస్తున్నదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.కేశంపేట మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామానికి చెందిన బద్క పూజకు రూ.2లక్షల 50వేలు,తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన అల్వాల తిరుపతయ్యకు 2లక్షల 50వేలు, విలువజేసే ఎల్ ఓ సి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు చేయించి శనివారం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ సర్కారు కృషి చేస్తున్నదని, ఎటువంటి కష్టమొచ్చినా నేను ఉన్నానని భరోసాను ఇస్తున్నను అని అన్నారు.ఆర్థిక స్థోమత లేక అనారోగ్యాల బారిన పడుతున్న పేదలకు కార్పొరేట్ వైద్యంతో స్వస్థత పొందేందుకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం ఎంతో తోడ్పాటును అందిస్తున్నదన్నారు. ఈ సందర్భంగా వైద్యం కోసం ఎల్ ఓ సి తీసుకున్న బాధితుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెదురువెల్లి భాస్కర్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ రెడ్డి, అనుమగళ్ళ రమేష్, దిద్దెలముత్యాలు,రామకృష్ణ,ఖాజాపాషా, హరి ముదిరాజ్, రాజేందర్ రెడ్డి, బద్క తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్వరగా సభ్యత్వాలు పూర్తి చేయండి : బీజేపీ నాయకులు



యాచారం, మేజర్ న్యూస్, (అక్టోబర్ 26):
బీజేపీ సభ్యత్వ నమోదు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని మండల బీజేపీ శ్రేణులకు తెలంగాణ రాష్ట్ర బీజేపీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో పర్యటించి, పార్టీ శ్రేణులను కలిశారు. తెలంగాణలో పార్టీ బలోపేతానికి గ్రామాల్లోని బీజేపీ శ్రేణులు కష్టపడి పని చేయాలనీ, యువత ముందుండి సభ్యత్వ నమోదుకు సహకరించాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తాంద్ర రవీందర్, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జల్‌పల్లి కమిషనర్‌గా వెంకట్రామ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26):జల్ పల్లి మున్సిపాల్ కమిషనర్ గా బి వెంకట్ రామ్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఇదివరకు జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ గా 9 నెలలు పనిచేసిన ఏ వాణి రెడ్డి తుక్కుగూడ మున్సిపాలిటీకి బదిలీ కాగా, ప్రస్తుతం తుక్కుగూడ మున్సిపాలిటీలో కమిషనర్ గా పనిచేస్తున్న బి వెంకట్రామ్ సోమవారం నుండి జల్ పల్లి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టనున్నారు.

# రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 26) : కుటుంబ కలహాలతో విసిగి వేసారి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో చోటు చేసుకుంది. షాద్‌నగర్ రైల్వేస్టేషన్ మాస్టర్ వెంకట్‌రావు ఫిర్యాదు మేరకు రైల్వే హెడ్ కానిస్టేబుల్ డి. మల్లేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం సోలీపూర్ గ్రామానికి చెందిన పినపాక రమేష్ కుటుంబ కలహాలతో భార్యతో తగాదా పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రజా పాలన సమస్యల పరిష్కారంలో

# ప్రభుత్వం విఫలం

***మొదటిపేజీ తరువాయి...*** ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం మంజూరైన నిధులు కూడా అడ్డుకోవడం వల్ల నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని మౌలిక సదుపాయాలు దృష్టిలో పెట్టుకొని ఆనాటి ముఖ్యమంత్రి మంజూరు చేస్తే ఈనాడు ముఖ్య మంత్రి అన్నీ కూడా ఆ నిధులు అడ్డుకోవడం జరిగిందని దయచేసి ఇప్పుడైనా ఆనాడు మంజూరైన నిధులు తక్షణమే మంజూరు చేయాలని, అభివృద్ధిని అడ్డుకోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ సర్కార్‌ని హెచ్చరించారు.కెసిఆర్ అందించిన పథకనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని ,ఎన్నికల్లో ఇచ్చిన హామిలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిదని తెలిపారు. కళ్యాణ లక్ష్మీ చెక్కులతో పాటు తులం బంగారం ఎక్కడ అని కాంగ్రెస్‌ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే ప్రశ్నించారు.అన్ని రంగాలలో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్ర మంలో పిఎసిఎస్ చైర్మన్ పాండు యాదవ్, వైస్ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ సైదులు, ఎంపీడీవో శైలజారెడ్డి, నాయకులు పోతర్ల అంబయ్యయాదవ్, కర్రోళ్ల చంద్రయ్యముదిరాజ్, మునగాపాటి నవీన్, రాంరెడ్డి, ఎంఎ సమీర్, మోతీలాల్, నర్సింగ్ పటేల్,బాలయ్య, అదిల్, పాల్గొన్నారు.

# వినాయక హిల్స్ రహదారులను బాగు చేయండి

★కార్పొరేషన్ మేయర్ కీ వినతి ★వినాయక హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫేస్–3



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 26):ఇటీవల కురిసిన భారీ వర్షాలతో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో వినాయక హిల్స్ ఫేస్ –3 కాలనీలో మట్టి రోడ్లన్నీ దయానియంగా తయారయ్యాయని, ఐదో డివిజన్ కాలనీ వాసులు కార్పొరేషన్ మేయర్ కీ విజ్ఞప్తి చేశారు. కాలనీ అధ్యక్షులు ఎన్. అయోధ్య,ప్రధాన కార్యదర్శి కృష్ణా గౌడ్, కోశాధికారి వీ. ప్రసాద్ రెడ్డి తో పాటు కలిసి కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నరసింహారెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... తమ కాలనీలో 2,5,6,7,8 రోడ్లు పెండింగులో ఉన్నాయని అలాగే తాత్కాలిక పరిష్కారంగా రోడ్లపై మట్టి పూసి జెసిపి తో వర్కు చేయించారని ఇటీవల కురిసిన వర్షాలకు కాలనీలో విపరీతమైన పిచ్చి మొక్కలు మొలిచాయని అవి పాములకు నివాసంగా తయారయ్యాయని దీనికి ఏదైనా పరిష్కారం చూపాలని వారు కోరారు. అలాగే ప్రతి వేసవికాలంలో మేము అనుభవించే నీటి సమస్య కృష్ణ వాటర్ రోజు విడిచి రోజు వచ్చేలా చర్యలు తీసుకోవాలని వినాయక హిల్స్ వెల్ఫర్ అసోసియేషన్ కాలనీ వాసులు కోరారు. ఈ విషయాన్ని తమ దృష్టికి అనేక సార్లు తెచ్చిన పరిష్కారం లేదని అలాగే మా కమిటీ హాల్ దగ్గర ఎటువంటి కనీస సౌకర్యాలు లేవని మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారని మహిళా మేయర్ గా మీరు చొరవ తీసుకొని ఇక్కడ సౌకర్యాలు కల్పించాలని వినాయక హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం కోరినారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.

### బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో

# అటకెక్కిన పరిశుభ్రత

***మొదటిపేజీ తరువాయి...*** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ డివిజన్ల అధికారుల నిర్లక్ష్యం వల్ల పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలతో వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి వారి నాయకులతో కలిసి వివిధ డివిజన్లలో పర్యటించి పేరుకుపోయిన చెత్తను చూపిస్తూ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అధికారులు మేయర్ మాటలు కోటలు దాటుతున్నాయి కానీ అభివృద్ధి విషయంలో మాత్రం పనులు ముందుకు సాగడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మేయర్ సొంత డివిజన్లో కూడా గుట్టలు గుట్టలుగా చెత్త పేరుకుపోయిందని సొంత డివిజన్లోని పరిస్థితి ఈ విధంగా ఉందంటే ఇక కార్పొరేషన్ వ్యాప్తంగా ఎలా ఉంటుందని ప్రశ్నించారు....? శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి ఒక్కసారి పారిశుద్ధ్య కార్మికుల వెంబడి పర్యవేక్షణ చేయలేదనీ పలువురు ప్రజలు అనుకుంటున్నారు. మేయర్ అన్ని డివిజన్లలో పర్యటనకి ఇట్టి విషయంపై దృష్టి సారించాలని లేనియెడల మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని కాలనీవాసులతో కలిసి ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏ. మహేందర్, గోపాల్ సాయి, సంతోష్, లక్ష్మణ్, సైదులు, నరేష్, ప్రవీణ్ గౌడ్, జి మల్లేష్, శివ, మహేందర్, శ్రీనివాస చారి, శ్రీరాములు రాజేష్ బిజెపి మరియు భారతీయ జనతా యువమోర్చా నాయకులు గుట్టలుగా ఏర్పడిన స్థలంలో నిరసన తెలియజేశారు.

# పరిగిలో ప్రైవేట్ ఆసుపత్రుల్లో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తనిఖీ

మొదటిపేజీ తరువాయి...



అర్హత లేకుండా విద్యం చేస్తున్న డాక్టర్‌తో మాట్లాడుతున్న దృశ్యం.

ఈ తనిఖీలలో భాగంగా పరిగి పట్టణంలోని రాఘవేంద్ర క్లినిక్, హనుమాన్ క్లినిక్, గ్లోబల్ క్లినిక్, గఫర్ క్లినిక్, పల్లవి క్లినిక్, లను తనిఖీలు నిర్వహించి వైద్యం చేయడానికి గల అర్హతలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో ఎవరికి కూడా వైద్యం చేసే అర్హత లేకపోవడంతో ఆసుపత్రులను సీజ్ చేయడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఐఎంఏ ప్రెసిడెంట్ శ్రీకాంత్ మాట్లాడుతూ ... పరిగి పట్టణంలో ఐదు ఆసుపత్రులను తనిఖీ చేశామని ఇందులో ఏ ఒక్కరికి కూడా వైద్యం చేసే అర్హత లేదని తెలిపారు. వైద్య సేవల పేరుతో ఒక్కొక్క క్లినిక్ లో 8 నుండి 10 బెడ్ లను వేసి చికిత్సలను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇలా చికిత్స అందించడం పూర్తిగా చట్ట విరుద్ధమని తెలిపారు. విద్యార్హత లేకుండా ఎంబిబిఎస్ ప్రాక్టీస్ చేసినట్లు చెప్పుకుంటున్నారని తెలిసిందన్నారు. ఎన్ ఎం ఎల్ యాక్ట్ 34, 54 కింద కేసు నమోదు చేసి సంవత్సరం ఇంప్రెయర్మెంట్, ఐదు లక్షల ఫైన్ విధించి ఎఫ్ఐ ఆర్ తయారు చేస్తామని పేర్కొన్నారు. తనిఖీ చేసిన 5 క్లినిక్ లకు డీఎంఅండ్ హెచ్ ఓ అనుమతి లేకుండా ఆసుపత్రి, ఫార్మసీ, ల్యాబ్, టెస్టులు పర్మిషన్ లేకుండా క్లినిక్ లు నడుపుతున్నారని తెలిసిందన్నారు. అదేవిధంగా బయో మెడికల్ వేస్టేజీ డిస్పోస్ చేయాలి కానీ డిస్పోస్ చేయకుండా మున్సిపల్ వాహనంలో బయో మెడికల్ వేస్టేజ్‌ని వేసి పంపిస్తున్నారంటూ పేర్కొన్నారు. ఐవి యాంటీబయాటిక్ వాడి ప్రజల ప్రాణాలతో చెలగాడమాడుతున్నారని ఇది చాలా ప్రమాదమని హెచ్చరించారు. రాఘవేంద్ర క్లినిక్, హనుమాన్ క్లినిక్, గ్లోబల్ క్లినిక్, గఫర్ క్లినిక్ ,పల్లవి క్లినిక్ ల సీజ్ చేసి, నకిలీ వైద్యులపై కేసులు నమోదు చేయిస్తామన్నారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో నకిలీ వైద్యం అందిస్తున్న 300కు పైగా క్లినిక్‌లను సీజ్ చేశామనివివరించారు.

# అన్నదాతలకు అండగా ఉండాలి

## ● సొసైటీ చైర్మన్ కనక మొగులయ్య



నూతన చైర్మన్ సన్మానిస్తున్న సొసైటీ చైర్మన్ మొగులయ్య.

కుల్కచర్ల,మేజర్ న్యూస్ (అక్టోబర్ 26): అన్న దాతలకు అండగా ఉండి వారికి సేవ చేయాలని సొసైటీ చైర్మన్ కనక మొగులయ్య తెలిపారు. నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన బిఎస్ ఆంజనేయులును మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య మాట్లాడుతూ... రైతులకు మేలు చేసే విధంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్ణయాలు తీసుకోవాలని అన్నదాతలకు ఎల్లప్పుడూ అండగా ఉండి వారి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆయన నూతన చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో బక్కారెడ్డి,రైతులు సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరిగి మార్కెట్‌కమిటి చైర్మన్ పరుశురాంరెడ్డిని సన్మానించిన సయ్యద్‌పల్లి గ్రామ కమిటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.గణేష్



పరుశురాంరెడ్డిని సన్మానిస్తున్న పి. గణేష్.

పరిగి మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26): నూతనంగా పరిగి మార్కెట్ కమిటి చైర్మన్‌గా ఎన్నికైన సయ్యద్ పల్లి గ్రామానికి చెందిన పరుశురాంరెడ్డిని శనివారం సయ్యద్‌పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షులు పగిడాల గణేష్ సన్మానించారు. కాంగ్రెస్ పార్టీకి పరిగి మండంలో అత్యాధిక సభ్యత్వం నమోదు చేసిన ఘనత పరుశురాంరెడ్డికి ఉందని ఏఐసిసి కార్యదర్శి రాహుల్‌గాంధీతో ప్రశంసలు పొందిన పరుశురాంరెడ్డిని పరిగి మార్కెట్ కమిటిగా బాధ్యతలు ఇచ్చిన పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డికి సయ్యద్‌పల్లి గ్రామ కమిటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.గణేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను

# ప్రజల్లోకి తీసుకెల్లాలి

మొదటిపేజీ తరువాయి...



మాట్లాడుతున్న ఎంపి ఈటెల

ఈ సందర్భంగా పార్టీ అంతర్గత అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, సీనియర్ నాయకులు డాక్టర్.ఎస్.మల్లారెడ్డి, బీజేపీ రూరల్ అధ్యక్షుడు పటోళ్ల. విక్రం రెడ్డి, మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, జిల్లాల తిరుమల్ రెడ్డి,బుద్ది శ్రీనివాస్, నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి,రూరల్ బీజేపి జిల్లా మహిళ కార్యదర్శి ఎన్.హైమా రెడ్డి,రూరల్ జిల్లాలోని వివిధ మండల, మున్సిపాలిటీల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు,పార్టీ పధాదికారులు, పార్టీ నాయకులు హాజరయ్యారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో నాగిల్ల సమగ్రాభివృద్ధికి కృషి

## – నాగిల్ల సింగిల్‌విండో డైరెక్టర్ జక్పాల్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో తెలంగాణ అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని మాడ్గుల మండలం నాగిల్ల సింగిల్‌విండో డైరెక్టర్ బొజ్జ జక్పాల్‌రెడ్డి అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి అనునిత్యం కృషిచేసే కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి సహకారంతో తమ నాగిల్ల గ్రామ సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం జక్పాల్‌రెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ నాగిల్ల గ్రామపంచాయతిలో నెలకొన్న ప్రజాసమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్ఎన్ఆర్ ఈజిఎస్ నిధులతో సిసిరోడ్లు మంజూరుచేయడం జరిగిందని, నాగిల్ల నుండి దొడ్లపహాడ్ రహదారికి అనుసంధానంగా ఉన్న రోడ్డును బిటిగా మార్చేందుకు అవసరమైన ప్రతిపాధనలు కసిరెడ్డి పంపినట్లు తెలిపారు. అదేవిధంగా గత ప్రభుత్వ హాయంలో నాగిల్ల వరకు సాగునీటిని అందించే కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ డి–82 ఉపకాలువ పనులు అసంపూర్తిగా వదిలేయగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపి కాలువ అసంపూర్తి పనుల పూర్తికి ప్రభుత్వం ద్వారా ఇటీవలే రైతులకు దక్కాల్సిన పరిహారం మంజూరుచేయించినట్లు జక్పాల్‌రెడ్డి వివరించారు. అదేవిధంగా అర్హులైన నిరుపేదలందరికి ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయించేందుకు ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటుచేస్తున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రాబోవు రోజుల్లో నాగిల్ల గ్రామపంచాయతిలో నెలకొన్న ప్రజాసమస్యలను పరిష్కరించేలా శాయశక్తులా కృషిచేస్తామని జక్పాల్‌రెడ్డి వివరించారు.

# మాలల ఆత్మగౌరవసభను విజయవంతం చేయాలి

## – అంబేద్కర్ సంఘం నాయకులు దార లింగం, ఏకుల వెంకటయ్య లు పిలుపు

నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26):ఎస్సీ వర్గీకరణ విషయంలో మాలలకు అన్యాయం జరగకుండా అందరూ ఏకతాటిపైకి వచ్చి సంఘటితం కావలసిన అవసరం ఉందని నందిగామ అంబేద్కర్ సంఘం నాయకులు ఏకుల వెంకటయ్య, దార లింగం పిలుపునిచ్చారు. ఈనెల 27న నాగర్‌కర్నూల్ పి.వి రావు సభాప్రాంగణంలో జరుగనున్న మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం మండలంలో వారు మాలలను కలిశారు. ఈ సందర్భంగా ఏకుల వెంకటయ్య, దార లింగం లు మాట్లాడుతూ రాష్ట్రంలో మాలల జనాభా తక్కువగా ఉందని, రాజకీయంగా వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని దుష్ప్రచారం జరుగుతుందని, దీనిని మాలలంతా ఖండించాలన్నారు. పాలక ప్రభుత్వాలు ఓటుబ్యాంకు రాజకీయాలు సల్పుతూ అన్నదమ్ముల వలె ఉండే మాల, మాదిగల మధ్య రాజకీయ పబ్బం గడపడానికి చిచ్చుపెట్టి భారత రాజ్యాంగ సిద్ధాంతాలను కాల రాస్తున్నారని మండిపడ్డారు. పాలకుల దుశ్చర్యలను తిప్పి కొట్టడానికి మాలలంతా ఏకం కావాలని, ఆదివారం జరిగే మాలల ఆత్మీయ సమ్మేళనానికి అంబేద్కర్‌వాదులు, మాల ఉద్యోగస్తులు, మాల సంఘాల నాయకులు వేలాదిగా తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో ప్రభయ్య, ఏకుల జంగయ్య, అంజయ్య, దార సురేష్, బిసా జంగయ్య ఏకుల రవి, గణేష్, పూర్ణం శ్రీకాంత్, సంపత్, పబ్బతి కరుణాకర్, తడకల జంగయ్య తదితరులు ఉన్నారు.




కొడంగల్, అక్టోబరు 26 (మేజర్ న్యూస్): కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యా భవన్ పాఠశాలలో విద్యార్థులకు శనివారం ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ యాక్టివిటీతో పాటు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటిల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వంశీ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు కళలపై ఆసక్తిని పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అనుమతులు తీసుకొనే చెట్లు నరికివేత

## ● ఏండి. నురుద్దీన్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26): తాను అటవీ శాఖ నుంచి అనుమతులు తీసుకున్న తరువాతే చెట్లు నరకడం జరిగిందని,దర్గా దగ్గర వచ్చే భక్తులకు వంట కోసం చెట్లు కొట్టడం జరిగిందని ఎండీ. నురుద్దిన్ అన్నారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని బుర్గు పల్లిలో అనుమతులు లేకుండా చెట్లు కొట్టి వేశారని అటవీ శాఖ వారికి కొందరు పిర్యాదు చేయగా,దానిని వ్యతిరేకిస్తూ బుర్గుపల్లి దర్గా (సయ్యద్ గులాం రసూల్) ఇన్చార్జి నూరుద్దీన్ మీడియాతో మాట్లాడారు. బుర్గుపల్లి రెవెన్యూ లోని సర్వే నంబర్ 63 లోని వక్ఫ్ భూమిలో చెట్లు నరుకుతామని జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో అనుమతులు పొందడం జరిగిందన్నారు. దానితో పాటుగా ముందుగానే వక్ఫ్ బోర్డుకు ఈ విషయాన్ని చెప్పినట్లు ఆయన తెలిపారు. దర్గా దగ్గరకు వచ్చే భక్తులకు అన్నదానం వండే నిమిత్తం ఈ చెట్లను నరుకుతునామని చెప్పారు. అటవీ శాఖ వారికి అనుమతులు ఇచ్చిన చెట్లను మాత్రమే కొట్టమన్నారు. కొందరు పని కట్టుకొని తనపై తప్పుడు సమాచారంతో పిర్యాదు చేయడం తగదన్నారు.

# నాగర్‌కర్నూల్ ఎం.పి డాక్టర్ మల్లు రవికి ఘనస్వాగతం

**▶▶ కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ మంత్రిత్వశాఖ కమిటీసభ్యులు నాగర్‌కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి నియామకం పట్ల కాంగ్రెస్ శ్రేణుల హర్షం ▶▶ అచ్చంపేట ఎమ్మెల్యే, ఎంపి మల్లు రవిని సత్కరించిన కడ్తాల్ కాంగ్రెస్ నాయకులు**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26): కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ మంత్రిత్వశాఖ కమిటీ సభ్యులుగా నియమితులైన నాగర్‌కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణలను శనివారం కడ్తాల్ మండల కేంద్రంలో టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీశైలం- హైద్రాబాద్ జాతీయ రహదారి ప్రక్కన ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యే వంశీకృష్ణ, కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపి మల్లు రవి మాట్లాడుతూ కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖ కమిటీ సభ్యుడిగా తెలంగాణ రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ కోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు. నాగర్ కర్నూలు పార్లమెంట్ అన్ని నియోజక వర్గాలను అభివృద్దే ద్యేయంగా పనిచేస్తునున్నని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సామాజిక తెలంగాణ నిర్మాణమే ద్యేయంగా పనిచేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో ప్రజాపాలన, ప్రజా సంక్షేమ పాలన నడుస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమం మరియు అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు శ్రిపాతి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీఖ్యా నాయక్, లక్ష్మయ్య, రామకృష్ణ, కాంగ్రెస్ పట్టణ వర్కింగ్‌ప్రెసిడెంట్ రామచందర్‌నాయక్, స్థానిక నాయకులు గూడూరు భాస్కర్‌రెడ్డి, అద్దాల రాములు, మాలే మల్లేష్, సత్యంయాదవ్, యాదయ్య, మల్లయ్య, బిక్షపతి, మంకీ శ్రీను, లకృతి నాయక్, శేఖర్, క్యామ రాజేష్, శ్రీకాంత్, నరేష్, ఇమ్రాన్ బాబా, సురేష్, సేవ్యా తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 26) : బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీలను గెలిపించుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం ఫరూఖ్‌నగర్ మండలంలోని మధురాపూర్, వెలిజర్ల, కొండన్నగూడ, దూసకల్ గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బూత్ స్థాయిలో అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు చేసినట్లయితే స్థానిక సంస్థల్లో సులువుగా గెలుపును అందుకోవచ్చన్నారు. పార్టీ నిర్దేశించిన విధంగానే సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్, నరేందర్ రెడ్డి, అభిగౌడ్, నారాయణ రెడ్డి, ప్రవీణ్, యాదయ్య, మల్లేష్, లక్ష్మణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రైతులకు పంట ఋణాలు అందిస్తాం

- ▶▶ సింగిల్ విండో చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్
- ▶▶ వచ్చే నెల మొదటి వారంలో వరి ధాన్యం కొనుగోలు
- ▶▶ సన్నరకం వరిధాన్యానికి 500 బోనస్
- ▶▶ హెచ్‌డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్‌కు సన్మానం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 26): కందుకూరు వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం ద్వారా రైతులకు సకాలంలో పంట ఋణాలు, దీర్ఘకాలిక ఋణాలు అందిస్తామని సంఘం చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. శనివారం సహకార సంఘం కార్యాలయంలో చంద్రశేఖర్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో రైతులకు ఇవ్వనున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఋణాలపై చర్చించిన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ... రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఋణాలు ఇవ్వాలని సూచించారు. వర్షాకాలం వరిధాన్యం కొనుగోలు వచ్చే నెల మొదటి వారంలో సంఘం ద్వారా కొనుగోలు చేయడం జరుగుతందని, సన్నరకం ధాన్యానికి 2320 రూపాయలు, ప్రభుత్వం అందించే 500 రూపాయల బోనస్‌తో కలిసి 2820 రూపాయలు, దొడ్డు రకం వరిధాన్యానానికి 2300 రూపాయలకు కొనుగోలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండలంలో రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇటీవల సంఘం డైరెక్టర్ పొట్టి ఆనంద్ హెచ్‌డీసీసీబీ డైరెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించినందున సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సురసాని శేఖర్‌రెడ్డి, నర్ల నర్సింహ,గౌర పర్వతాలు, గానుగు పేట అంజమ్మ, కొరివి యశోద, తీగల జగదీశ్వర్‌రెడ్డి, సాధ పాండురంగారెడ్డి, సత్తినేని వెంట్రామ్‌రెడ్డి, మోగావత్ చంద్రు నాయక్, సంఘం కార్యదర్శి నిమ్మ యాదగిరిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొహమ్మద్ యూనస్‌కి సన్మానం...




మణికొండ, మేజర్ న్యూస్(అక్టోబర్ 26)ః మణికొండ మున్సిపల్‌లోని దిసిటిజన్ కౌన్సిల్ ఆద్వర్యంలో 9వ తెలంగాణ ఈతల పోటీలలో 100 మీటర్ల పోటీల్లో స్వర్ణ మెడల్, 400 మరియు 200 మీటర్ల పోటీలలో వెండి మెడల్లు, 100 మీటర్ల పోటీలో కాంస్య మెండల్ సాధించిన స్థానిక నివాసి మొహమ్మద్ యూనసికి స్థానిక కౌన్సిలర్ బిట్లు పద్మారావు, ది సిటిజన్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు అందె లక్ష్మణ్‌రావు, కార్యదర్శి సయ్యద్ ఆరిఫ్ మొహమ్మద్, ఉప కార్యదర్శి ఉపేంద్రనాద్‌రెడ్డి, కమిటి సభ్యులు రాంసుబ్బారెడ్డి, శ్రీధర్‌లు కలిసి సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పథకాలు ఇంకా ఎన్నో గెలవాలని కొరారు.

# చేవెళ్ల గ్రంథాలయ నిర్మాణంకు రూ.1.80కోట్లు మంజూరు

## -జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26) ః గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. చేవెళ్లలో కొత్త గ్రంథాలయ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్లలో కొత్త గ్రంథాలయ నిర్మాణంకు రూ. 1.80కోట్లు మంజూరయ్యాయని, అందరికి ఉపయోగపడేలా కొత్త అంగులతో గ్రంథాలయం నిర్మిస్తామని తెలిపారు. గ్రంథాలయాలను వినియోగించుకుంటే విజ్ఞానం పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సున్నపు వసంతం, చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీద పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, డైరెక్టర్లు మున్నూరు జనార్దన్, నరేందర్, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు మాణిక్యం, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# పాఠశాలల విద్యార్థుల మధ్య ఘనంగా బికెఆర్ మనవడి పుట్టినరోజు వేడుకలు

**▶▶ మనవడి పుట్టినరోజును పురస్కరించుకొని విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి భోజనవసతి ▶▶ కుమార్తె, అల్లుడు, మనవరాలితో కలిసి త్రిశాన్స్‌రెడ్డిచే కేక్ కట్‌చేసిన భట్టు అనురాధకిషన్‌రెడ్డిలు**




మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26):మాడ్గుల మండలం కొల్కులపల్లి తాజా మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి దంపతుల మనవడు త్రిశాన్స్ రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకలను జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌ఆర్‌ఐలైన వారి కుమార్తే సాహితిరెడ్డి, అల్లుడు దయాకర్‌రెడ్డి, మనవరాలు వేదాన్షీలతో కలిసి స్థానిక జడ్‌పిహెచ్‌ఎస్, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాల్‌నారాయణ, అన్నెపాక రామలింగం, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆనందోత్సాహాల మధ్య త్రిశాన్స్‌రెడ్డిచే పుట్టినరోజు కేక్ కట్‌చేయించి విద్యార్థినీ, విద్యార్థులకు పంపిణీ చేశారు. అదేవిధంగా మనవడి పుట్టినరోజును పురస్కరించుకొని విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టి భోజనం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తమ మనవడి పుట్టినరోజును పాఠశాలల చిన్నారీ బాలబాలికల మధ్య జరుపుకోవడం సంతోషంగా వుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ కొత్త సంప్రదాయాన్ని అనుసరిస్తూ తమ పుట్టినరోజు వేడుకలను జరుపుకునేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు జనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# ఔట్ సోర్సింగ్ మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ల సమస్యలను పరిష్కరించాలి

**● తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దూసరి సతీష్ కుమార్ ● జాయింట్ డైరెక్టర్ బోనగిరి శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేత**

మేడిపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 26)ః తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో పనిచేస్తున్న వర్క్ ఇన్స్పెక్టర్ల జీతాలను పెంచి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఔట్ సోర్సింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ల రాష్ట్ర అధ్యక్షుడు దూసరి సతీష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం హైదరాబాదు లోని సిడిఎంఏ కార్యాలయంలో మున్సిపల్ ఔట్ సోర్సింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ల బృందం జాయింట్ డైరెక్టర్ బోనగిరి శ్రీనివాసులు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్, డిప్లమా, ఐటిఐలు చేసి చాలీచాలని జీతాలతో పని చేస్తున్నామన్నా రు. నగరంలో నిర్మాణాలు జరిగే భవనాలు, రోడ్లను నాణ్యత ప్రమాణాలను పాటించి పనులు జరిగేలా 24 గంటలు పని చేస్తున్నామన్నారు. ఉద్యోగాలను రెగ్యులర్ అయ్యేలా, 40 వేల రూపాయల కనీస వేతనం చెల్లించేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. అధిక ధరలతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నామని తెలిపారు. వెంటనే సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సురేందర్ రెడ్డి, సిహెచ్ రాంప్రసాద్, వి అంజయ్య, ఆర్గనైజింగ్ ఎండి ఖలీద్ హుస్సేన్, సిహెచ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం.

# సమస్త జీవకోటికి మొక్కలే ప్రాణాధారం

**– చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(అక్టోబర్ 26) : సమస్త జీవకోటికి మొక్కలే ప్రాణాధారం అని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్ లోని శ్రీ భూనీళ సమేతి రంగనాథ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో శనివారం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన ఆరోగ్యవంతమై న వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి సంరక్షణ చర్యలు తీసుకోవా లని అన్నారు. అనంతరం స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పల్లకి సేవా, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వీరా రెడ్డి, దేవాలయం ఈవో భాగ్యలక్ష్మి, కౌన్సిలర్లు నర్రి ధనలక్ష్మి కాశయ్య, మెట్టు బాల్ రెడ్డి, ఆకిటి శైలజ బాల్‌రెడ్డి, సామల శ్రీలత బుచ్చిరెడ్డి, నల్లవెల్లి లక్ష్మి శేఖర్ ముదిరాజ్, సింగిరెడ్డి సాయిరెడ్డి, సుర్వి సుధాలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, సుర్వి రవీందర్ గౌడ్, మున్సిపల్ మేనేజర్ అంజన్ రెడ్డి, ఏఈ మహిపాల్, ఆలయ మాజీ చైర్మన్ పోలగోని రాజేష్ గౌడ్, నాయకులు అబ్బవతిని నరసింహా, కె.ఎం.రెడ్డి, జితేందర్ నాయక్, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, నల్లవెల్లి మురళి ముదిరాజ్, లక్ష్మణ్ యాదవ్, సంతోష్ నాయక్, తిలక్ నాయక్, శ్రీధర్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



మొక్కను నాటిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

# మార్వాడి యువ మంచ్ ప్రతినిధులకు ఘనంగా సన్మానించిన పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు కృష్ణారెడ్డి




యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 26)ః మండలం పరిధిలోని కొకట్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో మార్వాడి యువ మంచ్ ప్రతినిధులలు గ్రామీణ నిరుపేద విద్యార్థులకు చేయూతను అందిస్తూ విద్యార్థుల్లే సేవా స్ఫూర్తిని రగిలిస్తూ విశిష్ట సేవలు అందిస్తున్న తాండూరు మార్వాడి యువమంచ్ ప్రతినిధులను పిఆర్టియు టీఎస్ మండల శాఖ అధ్యక్షులు కృష్ణారెడ్డి మార్వాడి యువ మంచ్ ప్రతినిధులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ మార్వాడి యువమంచ్ సేవలను కొనియాడారు. ఎల్లప్పుడు టిఆర్టియు టీఎస్ సంఘం మార్వాడి యువమంచ్ కు తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అనిల్ సార్ధా, సచిన్ రాఠీ మంచ్ మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు మన్ మోహన్ సార్దా వారి కార్యవర్గ సభ్యులు పిఆర్టియు సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు ప్రధానోపాధ్యాయులు మహిపాల్ రెడ్డి, టిఆర్టియు జిల్లా బాధ్యులు నెహ్రూ చౌహాన్ మండల బాధ్యులు షఫి, అనంత నర్సిహ్మ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాజాపాపై మొగ్గు చూపుతున్న ప్రజలు

**బాజాపా జిల్లా కార్యదర్శీ మల్లేశ్‌యాదవ్**

మర్పల్లి మేజర్‌న్యూస్ (అక్టోబర్26)దేశంలో నరెంద్రమోదీ పాలనా చూసి గ్రామాలలో సైతం ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గు చూపుతు న్నారనీ బాజాపాజిల్లా కార్యదర్శీ జి.మల్లేశ్‌యాదవ్ పేర్కోన్నారు. మర్పల్లి మండలంలోని దామస్తాపూర్,బూచన్‌పల్లి గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యకార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అధ్య క్షుడు, పి.రామేశ్వర్ రెడ్డి, మల్లేశ్‌యాదవ్‌లు మాట్లాడుతూ మర్పల్లి మండలంలోని అన్ని గ్రామాలలో సభ్యత్వ కార్యక్రమాన్ని చేస్తున్నట్లు వారు తెలిపారు. ఏ గ్రామానికి వెళ్ళిన ప్రజలు బాజాపా పార్టీ పట్ల మొగ్గు చూపుతున్నారనీ వారన్నారు. గ్రామస్థాయినుండి బారతీయ జనతా పార్టీని భలోపేతం చేయడానికి తమ వంతుగా కృషి చేస్తూన్నామనీ వారు తెలిపారు.

రాబోయే గ్రామ స్థాయి స్థానికి సంస్థల ఎన్నికలలో అత్య దిక సీట్లు భాజాపా సాధిస్తుందనీ వారు ధీమా వ్యక్తం చేశారు. నాయకులు మహేశ్వరీ, యాదవ రెడ్డి, అన్నపూర్ణ, తదితరులు పాల్గోన్నారు.



# ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశం




దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26)ః దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల కేసిలమ్మ తండా స్కూల్లో ఉపాధ్యాయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. 12 సంవత్సరాలుగా ఇదే పాఠశాలలో సంధ్యారాణి, స్వాతి ఉపాధ్యాయులుగా పనిచేస్తూ పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పిస్తూ గురుకుల రెసిడెన్షియల్ స్కూల్ లలో అడ్మిషన్స్ ఉద్యోగాల రిత్యా ఆర్మీ కానిస్టేబుల్స్ ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన ఘనత వీళ్ళిద్దరికీ చెందుతుందని అన్ని అన్నారు. తదనంతరం దోమ మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి చందు ముదిరాజ్ శాలువాలతోసన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు ఇందిరా, గ్రామ మాజీ సర్పంచ్ హరి చందర్, రెడ్యా ఖదీర్, రవి, దేవి, కవిత, చందర్, గోవింద, హన్యనాయక్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ



యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 26)ః మండలంలోని జుంటుపల్లి గ్రామనికి చెందిన సీనియర్ నాయకులు మంతటి బసప్ప తల్లి అనంతమ్మ పార్థివ దేహానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాలాల మాజీ మాజీ ఎంపీపీ కర్ణం పూరషోత్తంరావు, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ పలువురుతో కలిసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న మంతటి అనంతమ్మ శనివారం తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమం జుంటుపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, హన్మంత్ రావు, బస్వరాజ్ గౌడ్, కమ్మరి శేఖర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మార్వాడి యువ మంచ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దీపావళీ స్వీట్ల పంపిణి



యాలాల మేజర్ న్యూస్ (అక్టోబర్ 26)ః మండలం పరిధిలోని కోకట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మార్వాడి యువముంచ్ తాండూరు శాఖ ఆధ్వర్యంలో దీపావళి పండుగ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రార్ధన సమయంలో విద్యార్థులతో 'ఆనంద్ సబ్ కే లియె కార్యక్రమాన్ని నిర్వహించి పండగ విశిష్ఠతను విద్యార్థిని విద్యార్థులకు తెలియపరచి 150 మంది విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మార్వాడి యువమంచ్ మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు మన్మోహన్ సార్దా మాట్లాడుతూ... మార్వాడి యువమంచ్ చేసే కార్యక్రమాలను బీదలకు, నిరుపేద విద్యార్థులకు అందించే సేవలను తెలియజేశారు. మార్వాడి యువ మంచ్ ప్రతినిధులు వారు సంపాదించే ఆదాయంలో ప్రతి సంవత్సరం కొంత డబ్బును సేవా కార్యక్రములకు కేటాయిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మంచ్ అధ్యక్ష కార్యదర్శులు అనిల్ సార్ద సచిన్ రాఠి ప్రధానోపాధ్యాయులు మహిపాల్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణ రెడ్డి, అనంత నర్సిహ్మ, రజిత, నెహ్రు చావాన్, షాఫీ పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖ సేవలను పాడిరైతులంతా సద్వినియోగించుకోవాలి

## ★అప్పారెడ్డిపల్లిలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీని పర్యవేక్షించిన జిల్లా పశువైద్యాధికారి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26): రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను పాడిరైతులు, రైతులు, పశుపోశకులు, జివాల పెంపకందారులంతా సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా పశువైద్యాధికారి డాక్టర్‌శ్రీనివాస్‌కుమార్ అన్నారు. ఫశుసంతతిలో వచ్చే గాలికుంటు వ్యాధితో పాటు సీజనల్ వ్యాధులను నయం చేసి వాటిలో రోగనిరోధకశ క్తి పెంపుకు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువైద్యబృందాలు నేరుగా గ్రామాలకు చేరుకొని ఆవులు, ఎద్దులు , గేదెలు, దున్నలు, దూడలకు ఉచితంగా టీకాలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మానిటరింగ్ అధికారి, పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ అనిల్‌కుమార్‌తో కలిసి జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్‌కుమార్ పర్యవేక్షించారు. ఈసందర్భంగా మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 5341 పశువులకు టీకాలు వేయడం జరిగిందని, ఇంకనూ సుమారు 6వేల పశువులకు టీకాలు వేయాల్సి ఉంటుందని మండల పశువైద్యాధికారి శ్రీకర్‌రెడ్డి జిల్లా అధికారులకు వివరించారు. నవంబర్ 14వ తేది వరకు మండలంలోని మాడ్గుల, ఇర్విన్ పశువైద్య కేంద్రాల పరిధిలోని అన్ని గ్రామాల్లో గాలికుంటువ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేయడం జరుగుతుందని డాక్టర్ శ్రీకర్‌రెడ్డి తెలిపారు. రైతులంతా తమ పశువులకు ముందు జాగ్రత్త చర్యగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని ఈ సందర్భంగా శ్రీకర్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రలు, పాడిరైతులు పాల్గొన్నారు.

# మదనపల్లి పాత తండా ముఖద్వారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26) :శంషాబాద్ మండల పరిధిలోని మదనపల్లి పాత తండాలో 18 లక్షల రూపాయల వ్యయంతో మాజీ వైస్ ఎంపీపీ లీలా మోహన్ నాయక్ గ్రామానికి వెళ్లే దారిలో నూతనంగా దుర్గామాత ముఖద్వారాన్ని నిర్మించరు, ఈ ముఖద్వారం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని మాజీ వైస్ ఎంపీపీ తో కలిసి గ్రామ ముఖద్వారాన్ని ప్రారంభించారు, అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంపాదించిన దాంట్లో కాస్త గ్రామ అభివృద్ధికి కూడా ఉపయోగిస్తే బాగుంటుందని ఆ దారిలో మోహన్ నాయక్ దంపతులు ముందున్నారని మోహన్ నాయక్ ఎంపీటీసీ అతని భార్య మాజీ వైస్ ఎంపీపీ లీలా మోహన్ నాయక్ వైస్ ఎంపీపీగా నియమితులై ఐదు సంవత్సరాలపాటు గ్రామంలోని ఎన్నో అభివృద్ధి పనులు చేశారని అందులో భాగంగానే ఈరోజు తన సొంత నిధులు 18 లక్షల రూపాయలు వెచ్చించి గ్రామానికి గుర్తింపుగా ఈ ముఖద్వారాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని జాతీయ రహదారికి ఆనుకొని ఉండడం గ్రామం పేరు ఇతరులకు తెలియాలంటే ఇలాంటి ముఖద్వారం ఏర్పాటు చేయడం ద్వారా ప్రతి ఒక్కరికి గ్రామం పేరుతో సులువుగా తెలుస్తుందని ఇంత మంచి కార్యక్రమం చేసిన మోహన్ నాయక్ దంపతులను అభినందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.

దక్షిణ కొరియా పర్యటన విషయం మాట్లాడుతూ...

మూసి పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి మంచి జీవితాన్ని అందించాలనే లక్ష్యంతో తెలంగాణ మంత్రుల బృందం దక్షిణ కొరియాలో పర్యటించామని. దక్షిణ కొరియాలో మురికి కూపాల్లో నివసిస్తున్న ప్రజలకు మంచి పరిజ్ఞానంతో ఏ విధంగా మురికి ప్రంతలను పరిశుభ్రంగా మార్చారో తెలుసుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వెళ్లాడం జరిగిందని అక్కడ మూసి ప్రాంతం 60 ఫీట్లు మాత్రమే ఉందని అది ఎంతో సుందరీ కరణగా ఆ రాష్ట్రం తీర్చిదిద్దరని అదే విధంగా మన ప్రాంతంలో మా తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద మూసి ప్రాంతం 60 నండి 100 పిట్లు పైగా ఉన్నాటువంటి మూసి పరివాహక ప్రాంతాన్ని మరింత సుందరీకరణగా తీర్చిదిద్దే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఇతర పార్టీ నాయకులు ప్రతిపక్ష నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం తగదని, ముందు వారు కూడా తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు . మంత్రుల బృందం దక్షిణ కొరియా పర్యటన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి ఎమ్మెల్యే కాల యాదయ్య తో కలిసి మూసి ప్రాంతాన్ని పర్యవేక్షించడం జరిగిందని మురికి కూపాల్లో నివసిస్తున్న నిర్వాసితులకు మంచి రోజులు తెప్పిస్తామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ లీలా మోహన్ నాయక్, మాజీ జెడ్పిటిసి తన్వి రాజు, మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వెంకటేష్ గౌడ్,దండు ఇస్త్రారి,రమేష్ యాదవ్, ఆనెగోని శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధుల తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ చైర్మన్‌కు ఘన స్వాగతం...



మొయినాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ తనదైన శైలిలో తెలంగాణలో ప్రజల ఆదరణ పొందేందుకు అన్ని వర్గాల ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలతో పాటు గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్ అన్నారు రంగారెడ్డి జిల్లాలో నూతనంగా ఎన్నికైన గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మొయినాబాద్ గ్రంథాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికి శాల్వాతో పూలమాలలతో సన్మానించారు ఈ సందర్భంగా షాబాద్ దర్శన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమం కొరకు కావలసిన పాటుపడుతుందన్నారు మొయినాబాద్ మండల్ హైదరాబాద్ కు అతి చేరువలో ఉండడంతో ఇక్కడికి అన్ని రాష్ట్రాల ప్రజలు అన్ని వర్గాల ప్రజలు వచ్చి నివసించేందుకు వీలైన ప్రాంతంగా సీఎం దృష్టిలో ఉంది కాబట్టి ఈ ప్రాంతాన్ని ప్రత్యేకంగా పరిగణించి త్వరలోనే ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని తమకు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నికైన తర్వాత మొదటిసారి మొయినాబాద్ మండలాన్ని సందర్శించడం సంతోషంగా ఉందన్నారు ఈ ప్రాంత ప్రజలతో తనకు అన్ని రకాల సంబంధాలు ఉన్నాయి కాబట్టి ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు ముఖ్యంగా గ్రంథాలయాన్ని పునరుద్ధరించేందుకు కావలసిన నిధులు త్వరలోనే మంజూరు అయ్యేటట్లు కృషి చేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పి ఎస్ సి ఎస్ సి చైర్మన్ చంద్రారెడ్డి మొయినాబాద్ మాజీ ఉప సర్పంచ్ రాజేష్ గౌడ్ చాకలి గూడెం రాజు గౌడ్ కేతిరెడ్డిపల్లి యానిమోని యాదయ్య కుమ్మరి రమేష్ సాకలి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# అద్భుతమైన క్రీడాకారిణి శాన్వీ లట్టాల...



మణికొండ, మేజర్ న్యూస్(అక్టోబర్ 26): మణికొండ మున్సిపల్‌లోని హాల్కాపురి టౌన్‌షిప్ మ్యాచ్‌పాయింట్ బ్యాట్మింటన్ అస్సాం స్టేట్ డి బ్రుగర్‌లో అండర్ 13 ఆల్ ఇండియా సబ్ జూనియర్ 24 అక్టోబర్ నుండి జరుగుతున్న అండర్ 13 ఆల్ ఇండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో క్రీడాకారిని శాన్వి లట్టాల అద్భుతమైన ఆటతో మెయిన్ డ్రాకి అర్హత సాధించింది. ఈ సందర్భంగా మ్యాచ్ పాయింట్ చైర్మన్ హెడ్ కోచ్ వేణు ముప్పాల మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని కొరారు. శాన్వికి మంచి ఆటకారిగా అవుతుందని ఇంటర్‌నేషనల్ అంపైర్ సంపతిరావు సూరిబాబు అన్నారు.

# హిందీ ఉపాధ్యాయురాలు శారదకి పీ.హెచ్.డి. పట్టా

## ★ప్రధానోపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయులు అభినందించారు





బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 26): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బడంగ్పేట్ వాస్తవ్యురాలు అయిన హిందీ ఉపాధ్యాయురాలు వై శారద శనివారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో హిందీ విభాగంలో డాక్టరేట్ పట్టాను అందుకున్నట్లు అధికారులు ప్రకటించారు. శారద హిందూ వశిష్టకే కావ్యమే సంవేదన ఔర్ షీల్ప్ అనే అంశంపై డాక్టర్ విజయకుమార్ యాదవ్ పర్యవేక్షణలో పరిశోధన చేశారు. వై.శారద ప్రస్తుతం ఆదిభట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ పట్టా పొందిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తోటి ఉపాధ్యాయులు బంధుమిత్రులు శారదకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం

## ★ మాజీ సర్పంచ్ బైరిక రమాకాంత్ రెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26) : మండలంలోని చీదేడ్ గ్రామంలో రూ. 8లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులను శనివారం ప్రారంభించినట్లు మాజీ సర్పంచ్ బైరిక రమాకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో అధిక నిధులు తీసుకొచ్చి మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఎమ్మెల్యేకు గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ఏర్వ శేఖర్ రెడ్డి, జెనిగె యాదయ్య, పల్లె పట్టాభి, ఏర్వ ప్రతాప్ రెడ్డి, గిన్నె మహేందర్, శివకుమార్, వర్కాల కృష్ణ, పులి మహేష్, వసంత, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ ఆటో ఐకాసా మహాధర్నా విజయవంతం చేద్దాం



శంషాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26) : అక్టోబర్ 29న తలపెట్టనున్న ఆటో ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ ఐకాసా మహా ధర్నా పోస్టర్ను రాష్ట్ర అధ్యక్షులు చింతల నందకిషోర్ గుప్తా ఆవిష్కరించారు. శంషాబాద్ లో ఏర్పాటు చేసిన ఆటో ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ ఐకాసా 29 తారీకున తలపెట్టిన మహాధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ రాష్ట్ర అధ్యక్షులు చింతల నందకిషోర్ గుప్తా పాల్గొని పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రైవేట్ రవాణా కార్మికులు, ఆటో డ్రైవర్లు, అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పార్కింగ్ సమస్యలు చలాడ్లు సమస్య గూడ్స్ వాహనాల నో ఎంట్రీ వంటి ఎన్నో అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందుకు ఈ నెల 29న ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టామని ఇందుకు ప్రతి ఒక్కరు పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాదులో ఉచిత బస్ ప్రయాణం తోడు పుండు పై కారం చల్లినట్టుగా ఓలా, ఉబర్, రాపిడ్, వంటి వాటి వల్ల ఆటో డ్రైవర్ల ఉపాధి భారీగా దెబ్బతీస్తున్నాయని ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో 57 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని, కానీ రవాణా శాఖ మంత్రి పట్టించుకోవడంలేదని కనీసం రాష్ట్ర ముఖ్యమంత్రి కి చీమకుట్టినట్టు కూడా లేదని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఆటో ప్రైవేట్ రవాణా కార్మికులకు ఇస్తామన్న సంక్షేమ బోర్డు జీవనవృతి కింద 12 వేల రూపాయలను అందిస్తామని ఆది కేవలం గాలి మాటలకే పరిమితం అయ్యాయని, ఆరు నెలల క్రితం ఆటో సంఘాలతో సమావేశం నిర్వహించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆటో డ్రైవర్ నా తమ్ముళ్లు వారి ఉపాధి కాపాడటం నా బాధ్యత అని మాట తప్పడం జరిగిందని ఆయన అన్నారు.మా ప్రధానమైన డిమాండ్స్... ఆటో టాక్సీ డ్రైవర్ ల ఉపాధిని దెబ్బతీసే ఓలా ఉబర్ రాపిడ్ యారి బైకుల అక్రమ వ్యాపారాన్ని నిషేధించాలని, ఆటో డ్రైవర్ల ఉపాధి దెబ్బతీస్తున్న మహాలక్ష్మి పథకాన్ని ప్రభుత్వం మరోసారి పురాణ ఆలోచన చేయాలని, గ్రేటర్ హైదరాబాద్ లో ఆటో మీటర్ రేట్లు పెంచాలి అని, పార్కింగ్ సమస్యలపై స్థలం కేటాయించాలని ఆత్మహత్యలు చేసుకున్న ఆటో డ్రైవర్ కుటుంబాలకు ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని ప్రైవేట్ రవాణా కార్మికుల సంక్షేమం బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని ఆర్టిఏ కార్యాలయంలో యూనియన్ల పేర్లతో చలామణి అవుతున్న బ్రోకర్లకు అడ్డుకట్ట వేయాలని ఎలక్ట్రానిక్ ఆటోలను ప్రోత్సహించి ప్రతి 15 కిలోమీటర్ల కు ఒక ఛార్జింగ్ పాయింట్ ఏర్పాటు చేయాలని అనేకమైన డిమాండ్లను వారు పత్రిక సమావేశంలో తెలుపుతూ వచ్చారు. ప్రతి ఒక్కరు యూనియన్ నాయకులు డ్రైవరు 29 తారీకున సభను ఘనవిజయం చేయాలని అందుకు ప్రతి ఒక్కరు రావాలని రాష్ట్ర అధ్యక్షులు నందకిషోర్ గుప్తా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్, రవీందర్, నరసింహా, సలీం, జగదీష్, శ్రీను, రంజిత్, కృష్ణ, లడ్డు, శ్రీశైలం, దర్శన్, ప్రవీణ్, రవి, రమేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఆకృతి ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో

# రోబోటిక్స్, సైన్స్ కిట్ల పంపిణీ




షాబాద్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 26 ) : ఈరోజు షాబాద్ మండలంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్,ఆకృతి ప్రాజెక్టు వారు సైన్స్ కిట్లను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీను యాదవ్,ప్రాజెక్ట్ లీడ్స్ కె.పవిత్ర, అమ్ముల్,ఫీల్డ్ ఆఫీసర్లు సంతోష్,పవన్,ప్రవళిక,నవిత, మౌనిక,కవిత,బిక్షపతి పాల్గొన్నారు. జడ్పిహెచ్ఎస్ మన్మర్రి,సర్దార్ నగర్, బాలుర,బాలికల,రేగడి దోస్వాడ, తాళ్లపల్లి, హైతాబాద్ మరియు పోతుగల్ 8 ఉన్నత పాఠశాలలకు ఎక్స్పీరియన్షియల్ లెర్నింగ్ కిట్స్ ని ఇవ్వడం జరిగింది. వీటి ద్వారా పిల్లలకు 7, 8 %ఙ%9వ తరగతి విద్యార్థులకు వారి సైన్స్ లో ఉన్న ప్రయోగాలు వాటి యొక్క సైన్స్ పరికరాలను అలాగే అవి ఎలా ఉపయోగించాలో అని తెలియడం కోసం వాటితోపాటు మాన్యువల్ ని కూడా పాఠశాలలకు అందజేయడం జరిగింది.7,8,9 తరగతులకు 7 కిట్ల చొప్పున పాఠశాలకి 21 కిట్లను అందజేయడం జరిగింది.వీటిని ఉపయోగించి సైన్సు ఉపాధ్యాయులు పాఠ్యాం శాలను , ప్రయోగాలను,సులభతరంగా బోధించవచ్చు.వీటితోపాటు %గ్రూ%ా బాలికల పాఠశాల, ర్దార్ నగర్, హైతాబాద్,తాళ్లపల్లి పాఠశాలలకు రోబోటిక్ కిట్స్ కూడా ఇవ్వడం జరిగింది.వీటి ద్వారా విద్యార్థులకు రోబోటిక్స్ ఎలా పనిచేస్తాయో వాటికి ఎలాంటి మెటీరియల్స్ ఉపయోగిస్తారు అని తెలియ జేసారు.ఇచ్చిన కిట్స్ ని ఉపయోగించుకొని విద్యార్థులకు కోడింగ్ నేర్పించి యంత్రాలకు అవి ఎలా ఉపయోగించాలో తెలియజేసాం అని తెలి పారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## షాబాద్ గ్రంథాలయాన్ని సందర్శించిన గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



షాబాద్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 26 ) :రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ ఎల్లుగంటి మధుసూదన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ మనోజ్ తో కలిసి షాబాద్ మండల కేంద్రంలో గల గ్రంథాలయాన్ని సందర్శించడం జరిగింది. స్థానికులు విజ్ఞప్తి మేరకు గ్రంథాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి, అతి తొందరలో ఈ యొక్క గ్రంథాలయాన్ని ప్రారంభోత్సవం చేసుకుందామని మాటివ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, షాబాద్ ఎంపీటీసీ గుండాల అశోక్, నాయకులు రాహుల్ గుప్తా, మహమ్మద్ అన్వర్,అక్తర్ పాషా , సుభాష్ రెడ్డి, సంజీవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ అహమ్మద్ జానీ, చేవెళ్ల స్వామి, కృష్ణ ,గౌరీశ్వర్, సత్యనారాయణ, కిషోర్ నాయక్, ప్రశాంత్ ,జలీల్, రమేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు సహకరించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన ఉద్యమకారులు



తుర్కయంజాల్, మేజర్ న్యూస్, (అక్టోబర్ 26) : తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు తోడ్పాటును అందించాలని శనివారం టి యు ఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఉద్యమకారులు కిషన్ రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బోసుపల్లి ప్రతాప్, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ల రమేష్, నాయకులు తూళ్ల నర్సింహ గౌడ్, కడారి అనిల్ కుమార్ , ఉద్యమకారులు అండేకార్ బాబులాల్, అందేకార్ నర్సింగ్ రావు, పందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాషా, నరహరికి విప్లవ నివాళులు అర్పించిన సిపిఎం

### వారి ఆశయాలు సాధిస్తాం - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి. అంజయ్య







యాచారం, మేజర్ న్యూస్, (అక్టోబర్ 26): రంగారెడ్డి జిల్లాలో పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎర్ర జెండాను పట్టి, వారిని ముందుకు నడిపించి, అసువులు బాసిన విప్లవ వీరులు మహబూబ్ పాషా, నరహరిల 35వ వర్ధంతిని యాచారం మండల కేంద్రంలో సిపిఎం నాయకులు ఘనంగా నిర్వహించి, వారి చిత్రపటాలకు నివాళులు అర్పించారు. పాషా, నరహరిల విప్లవ గీతలు ఆలపించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి. అంజయ్య మాట్లాడుతూ..రైతు కూలీలకు అండగా, కార్మికులకు గుండె ధైర్యంగా, నిరు పేదలకు కుటుంబ పెద్దగా ఎర్రజెండాను ఎత్తి అందరి సమస్యలపై పోరాడి, వీర మరణం పొందిన విప్లవ వీరులు మహబూబ్ పాషా, నరహరిలు అని గుర్తు చేశారు. జిల్లాలో ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోసి, దున్నే వాడిదే భూమి, శ్రామికులకే భూ హక్కు దారులని, రైతు కూలీలను ఏకం చేసి వందల ఎకరాల భూమిని నిరు పేదలకు పంచి ఇచ్చారని తెలిపారు. ప్రజలకు మంచి చేసి, వారిలో చైతన్యం నింపుతున్న తీరు నచ్చని కొంత మంది నరహంతక దుర్మార్గులు అందరు ఒక్కటై, కాపు కాచి, మాటు వేసి వారిని హత మార్చారని అన్నారు. వారు లేకపోయినా వారి ఆశయ సాధన లో నడుస్తామని, ఎర్ర జెండా ఉన్నంత కాలం పేద ప్రజల మనుగడ కై వీరులు చూపిన బాటలో, వారి పాటలై మె లుగుతమని, జోహార్లు కొట్టి నివాలి అర్పించారు.

## షాబాద్ పోలీసు వారి ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం




షాబాద్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 26 ) :పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా షాబాద్ మండల కేంద్రంలోని ఎమ్ ఎస్ గార్డెన్లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల ఎస్పి కిషన్ గౌడ్ పాల్గొని అన్ని దానాలలో రక్తదానం గొప్పదని తెలిపారు. మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నటరాజన్ హజరై ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.మండలంలోని వివిధ గ్రామాల యువత 203 మంది రక్తదానం చేశారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ మాట్లాడుతూ తన కుతురి ప్రాణాలను కాపాడిన ఒక రక్తదాన సంఘటన గురించి తేలియజేశారు.స్వామి గౌడ్ మాట్లాడుతూ...హైద్రాబాద్ సంస్థ ఆధ్వర్యంలో మరో మెగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని అన్ని గ్రామాల నుండి యువత, వివిధ సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొని రక్తాన్ని దానం చేశారు.

## నారాయణ పాఠశాలలో విద్యార్థులకు ట్యాలెంట్ హంట్ కార్యక్రమం




శంకరపల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 26) విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అవరోధించాలని నారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దివ్య అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని ట్యాలెంట్ హంట్ కార్యక్రమాల ద్వారా బయట పడుతుందని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, జనరల్ నాలెడ్జ్ కూడా ఉండాలని అన్నారు. నారాయణ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రంగాలలో ప్రతిభ కనపరచడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ టాలెంట్ హంట్ కార్యక్రమంలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ జి ఎం గోపాల్ రెడ్డి, ఏజిఎం వల్లి కుమార్, కోఆర్డినేటర్లు కనకరాజు, రాధిక, వనిత, పాఠశాల డీన్ శ్రీకాంత్, కార్తీక్, వైస్ ప్రిన్సిపల్ సనోవర, భాగ్యలక్ష్మి, ఏఓ రాజేందర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరామర్శ



కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నర్సిరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 26):
కొడంగల్ నియోజకవర్గంలోని బొంరాస్‌పేట్ మండలం రేగడిమైలారం, మద్దూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకుల కుటుంబాలను సీఎం రేవంత్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల రేగడిమైలారంలో అనారోగ్యంతో పార్టీ సీనియర్ నాయకుడు నర్సిరెడ్డి, మద్దూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు సతీశ్ కుమార్ గుండె పోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి శనివారం కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించి నర్సిరెడ్డి, సతీశ్‌కుమార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

- యాంటి నార్కోటిక్ డీఎస్పీ హరీష్ చంద్రారెడ్డి




మాట్లాడుతున్న చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26) : డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులు భాగస్వాములు కావాలని హైదరాబాద్ నార్కోటిక్ డీఎస్పీ సి.హరీష్, చంద్రారెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాలలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ ఆధ్వర్యంలో వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సి.జైపాల్‌రెడ్డి అధ్యక్షతన యాంటి డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హైదరాబాద్ నార్కోటిక్ డీఎస్పీ హరీష్ చంద్రారెడ్డి విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ.... మాధక ద్రవ్యాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. చాలామంది యువత సరదగా మొదలు పెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల గురించి హితవు పలికారు. యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని, సమాజాభివృద్ధికి తద్వారా దేశాభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. ఒక వ్యక్తి డ్రగ్స్‌కి అలవాటు అయితే మాన్పించడం చాలా కష్టమని డ్రగ్స్ వినియోగం వల్ల ఆ వ్యక్తి ఏం చేస్తాడో తనకే తెలియదని, మత్తులో నిద్రిస్తాడని, క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలిపారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా,విక్రయిస్తున్నట్టు తెలిసిన పోలీసులకు సమాచారం అందివ్వాలని అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు సామాన్య ప్రజలు పోలీసు వారికి తమవంతు సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని సమాజం ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందని తెలియజేశారు. విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరంగా ఎలాంటి శిక్షలు ఉంటాయో వివరించారు. విద్యార్థులందరూ తమ తోటి విద్యార్థులతో సోదరభావంతో మెలగాలని, సత్సంబంధాలు ఏర్పరచుకోవాలన్నారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయరాదని డ్రైవింగ్ చేస్తున్నప్పుడు పాటించవల్సిన రహదారి నియమ నిబంధనలను విద్యార్థులకు వివరణాత్మకంగా వివరించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో సీఐలు శ్రీనివాస్‌రావు, గోపి, కళాశాల డైరెక్టర్ సి.ఇంద్రసేనారెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

# పార్లమెంట్ స్కిల్‌డెవలప్‌మెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవికి ఘనస్వాగతం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 26):కేంద్ర స్కిల్‌డెవలప్‌మెంట్ సభ్యులుగా నియమితులైన నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవికి శనివారం ఆమనగల్లు పట్టణంలో కాంగ్రె నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణతో కలిసి హైద్రాబాద్ నుండి అచ్చంపేటకు వెళ్తున్న ఆయనను మార్గమధ్యంలోని ఆమనగల్లు పట్టణకేంద్రంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబురాలతో ఘనంగా స్వాగతం పలికి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పన, వృత్తి నైపుణ్యతను పెంచేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్‌కు కేంద్రం ద్వారా నిధులు రాబట్టి యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు. డాకటర్ మల్లు రవి, ఎమ్మెల్యే వంశీకృష్ణలను సత్కరించినవారిలో టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మాముదిరాజ్, మాజీ జడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు మండ్లీ రాములు, నాయకులు వస్పుల మానయ్య, పులికంటి మైసయ్య, జగన్, మల్లయ్య, పోలెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సత్యం, కృష్ణనాయక్, అలీం, ఎంగలి ప్రసాద్, ఖాదర్, మహేష్, రవీందర్, అంజద్, ఆరీఫ్, మల్లేష్‌నా యక్, సురేష్‌నాయక్, ఖాదర్ ఖాద్రి, వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మూసి పరీవాహక ప్రాంతాన్ని శుద్ధి చేద్దాం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పాన్ని నిజం చేద్దాం
- మూసి పునరుజ్జీవం కోసం నడుం బిగిద్దాం
- టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



ఘట్కేసర్, మేజర్ న్యూస్(అక్టోబర్, 27):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పాన్ని నిజం చేయాలంటే మూసి పునరుజ్జీవనం కోసం నడం బిగించాలని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.శనివారం నాడు మూసి పరివాహక ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన మూసి పునరుజ్జీవనం కోసం చేపట్టిన ప్రజాచైతన్య యాత్రను ఘటకేసర్ మండలం ఎదులాబాద్ నుండి పిలాయిపల్లి ముక్త అనంతరంలో జరిగిన కార్యక్రమంలో వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మూసి పునరుజ్జీవనం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారని, మూసి నదిని శుద్ధి చేయడం ద్వారా ఈ ప్రాంతంలో ఉన్న రైతంగానికి, కులవృత్తులకు న్యాయం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి గారు మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు, కార్పొరేషన్ల, మునిసిపాలిటీలు అధ్యక్ష కార్యదర్శులు, మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు,వైస్ చైర్మన్లు,తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు మండలానికి గోరేటి వెంకన్న రాక



పూడురు మేజర్ న్యూస్ (అక్టోబర్ 26): స్వామి వివేకానందుని విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజా కవి గాయకుడు గోరేటి వెంకన్న వస్తున్నట్లు వీరభద్ర యువజన సంఘం సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని కంకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వస్తున్నట్లు తెలిపారు. యువతకు వివేకానందుడు ఆదర్శప్రాయుడని పలువురు పేర్కొన్నారు యువజన సంఘాల సభ్యులు నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# అక్రమంగా భూమిని పట్టా మార్పిడి చేశారు

- బాధిత మహిళ రైతు ఆవేదన



తనకు న్యాయం చేయాలని
వేడుకుంటున్న బాధిత మహిళ రైతు

మంచాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 26) : గత 60 సంవత్సరాలుగా కబ్జాలో ఉంటూ సాగుచేసుకుంటున్న తన భూమిని తహసీల్దార్ అక్రమంగా పట్టా మార్పిడి చేశారని మండలంలోని బండలేమూర్ గ్రామానికి చెందిన మహిళ రైతు కొట్టం యాదమ్మ ఆరోపించారు. శనివారం మండల కేంద్రం లో ఆమె మాట్లాడు తూ బండలేమూర్ గ్రామంలోని సర్వే నెం 903, 906 లో ఉన్న 9 ఎకరాలలో 3.29 ఎకరాల భూమిని తమకు తెలియకుండానే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా రికార్డుల నుండి తమ భూమిని తొలగించారని ఆమె తెలిపారు. అదే గ్రామానికి చెందిన ఇస్లావత్ సీతారాంతో పాటు వారి కుటుంబ సభ్యుల పేరిట పట్టా చేయించుకున్నారన్నారు. రికార్డుల నుండి అక్రమంగా తొలగించిన తన భూమిని తన పేరు మీద చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటానని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని బాధిత మహిళ రైతు వేడుకున్నారు. ఇదే విషయంపై తహసీల్దార్‌ను వివరణ కోరగా సర్వే చేసి నిజమైన అర్హులకు న్యాయం చేస్తానని సమాధానం చెప్పారు.

# నేడు తాండూరుకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి రాక




తాండూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26): నేడు తాండూరుకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్‌డా. పట్నం మహేందర్ రెడ్డి రానున్నారు. తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య ఓపెన్ ఆడిటోరియంలో నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొంటారు. తాండూరులోని క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండనున్నట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు.

# నేడు ఓమ్లానాయక్‌తాండాకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రాక



తాండూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26): పెద్దేముల్ మండలం ఓమ్లా నాయక్ తండా లో నిర్వహించే ఉచిత మెగా హెల్త్ క్యాంపు శిబిరంను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రారంభించనున్నారు. అనంతరం నియోజకవర్గ పరిధిలో పలు వివాహా శుభకార్యాల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని తెలిపారు.

## బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడిగా దన్నారం బాలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26) : కల్వకుర్తి అసెంబ్లీ బహుజన్ సమాజ్ పార్టీ సన్నాహ సమావేశం మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఎట్టి ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న, హాజరయ్యారు. ఈ సందర్భంగా అంతటి నాగన్న మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ అన్ని సెగ్మెంట్లో పోటీకి అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని పార్టీ నాయకులకు ఆదేశాలు జారీచేశారు. స్థానిక ఎన్నికల్లో బహుజన్ పార్టీ గెలుపు దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం టిఆర్ఎస్ చేసిన తప్పులే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తు రైతులను ముంచడమే పణంగా పెట్టుకుందన్నారు. కౌలు రైతులకు 15000 ఏమైంది, ప్రతి మహిళకు 2500 ఏమైంది, రైతు బంధు ఏమైంది, అని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ బహుజన్ సమాజ్ పార్టీ కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులుగా దన్నారం బాలుని నియమిస్తు నియమాక పత్రం అందజేయడం జరిగింది. అనంతరం దన్నారం బాలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కొనసాగించిన విధానాలే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరిస్తుందని, విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, బీఎస్పీ పార్టీ తరఫున విద్యార్థులకు న్యాయం చేసేలా పోరాడుతామని బాలు తెలిపారు. పేద విద్యార్థులు ఉన్నంత విద్యను చదవాలంటే ఫీజ్ రియంబర్స్మెంట్ చెల్లించకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రస్నార్థకంగా మారిందన్నారు. ఇప్పటికైనా సరైన నాయకులను ఎన్నుకోవాలని బాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి యోసేపు, కల్వకుర్తి అసెంబ్లీ ఇంచార్జ్ ఎట్టి ఆంజనేయులు, సీనియర్ నాయకుడు గడ్డమీది వెంకటయ్య, కావలి మహేష్, రమేష్, అనిల్, మహేష్, ప్రవీణ్, డోక్కు రాజు, రేణుకా, పారిజాతం పాల్గొన్నారు.

## ఇంటి లో నుండి వెళ్లిపోయిన తండ్రి ఆచూకీ తెలపండి



### పోలీసులకు ఫిర్యాదు చేసిన కుమారుడు

కేశంపేట్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 26): తన తండ్రి ఇంటిలో నుండి పొలం కాడికి పోయి వస్తానని చెప్పి తిరిగి ఇంటికి రాలేదని కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్ళగా.. తాళ్ల బాలరాజు గౌడ్ తండ్రి పెంటయ్య గౌడ్ వయసు 75 సంవత్సరాలు గ్రామము కాకునూర్ ,కేశంపేట మండలం, కృతి వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం రోజు ఇంట్లో నుండి పొలం కాడికి వెళ్లి వస్తానని చెప్పి సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు గ్రామంలో బంధువుల దగ్గర ఆచూకీ కోసం ప్రయత్నించగా జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామ శివారులో హోటల్లో కనిపించి వెళ్లిపోయాడని అక్కడ ప్రత్యక్ష సాక్షులు తెలుపగా చుట్టుపక్కల వెతికిన ఎక్కడ ఆచూకీ దొరకనందున శనివారం కేశంపేట పోలీస్ స్టేషన్ లో తన కుమారుడైన తాళ్ల శివ శంకర్ గౌడ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఆచూకీ కోసం విచారణ చేస్తున్నట్లు ఎస్సై ఓ ప్రకటనలో తెలిపారు. తప్పిపోయిన వ్యక్తి బాలరాజు గౌడ్ తెలుపు రంగు షర్టు తెలుపు పంచ తో ఎరుపు రంగులో ఉంటాడని ఎక్కడైనా కనిపిస్తే పోలీసులకు, గాని మాకు సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## సదర్ సంబరాలకు ఏమిరెడ్డి పాండు రంగారెడ్డి 50వేలు విరాళం అందజేత



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26) : మండల పరిదిలోని చుక్కాపూర్ గ్రామంలో ఈ నెల 28వ తారీకు గ్రామంలో నిర్వహించు సదర్ ఉత్సావాలకు తమ వంతు సహకారంగా ఏమిరెడ్డి పాండు రంగారెడ్డి తమ తలిదండ్రులు కీర్తీ శేషులు ఏమిరెడ్డి భారతమ్మ మాధవరెడ్డి జ్ఞాపకార్థంగా 50వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఏమిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సదర్ ఉత్సవాలు ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా స్నేహ భావాలతో నిర్వహించాలని గ్రామ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యాదవ సోదరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజ్ రియంబమ్మెంట్ స్కాలర్‌షిప్ విడుదల చేయాలి



తలకొండపల్లి మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26) : పెండింగ్ ఉన్న 7400 కోట్ల ఫీజు రియంబమ్మెంట్, స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలనీ ఏబీవీపీ మండల శాఖ ఆద్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద శనివారం రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరేటి భరత్ పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కలశాలలకు రావాల్సిన ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్‌లు దాదాపు 7400కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా కళాశాలలో చదువుతున్న పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎంతో మంది విద్యార్థులు విద్యకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడగా, మరోవైపు తెలంగాణలో నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదనీ, కనీసం విద్యా శాఖకు మంత్రిని కెటాయించకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రికి విద్యారంగం మీద ఉన్న చిత్త శుద్ధి అర్థం అవుతుందన్నారు. ప్రభుత్వ పాలనలో విద్యార్థులకు ఎలాంటి న్యాయం జరగడం లేదనీ, స్కాలర్షిప్‌లు రాని కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్ళాలి అంటే సర్టిఫికెట్లు అవసరం కానీ కలశాల యాజమాన్యం ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికేట్ ఇస్తామని విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న 7400 కోట్లు స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయకపోతే సెక్రెటేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుల కట్టుమల్ల విజయ్ కుమార్, ఇస్లావత్ వెంకటేష్ నాయక్, లందం మల్లేష్, నగర నాయకులు భరత్, నందు, మల్లేష్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంచలంచెలుగా ఎదుగుతున్న శివాజీ







### ప్రజాసేవలో రాజకీయాల్లో ఎంతో గుర్తింపు

కేశంపేట్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 26)మండల కేంద్రానికి చేందిన మల్తూంకర్ శివాజీ, విద్యార్థి దశ నుండి సేవ కార్యక్రమంలతో పాటు భక్తి మార్గాన్ని నమ్ముతూ.. రాజకీయంగా ముందుకు సాగుతూ.. భారతీయ జనతా యువమోర్చ లో అధికార ప్రతినిధి గా జిల్లా కేడర్ లో రెండవసారి కొనసాగుతున్నారు. గతంలో ప్రభుత్వ ప్రజ వ్యతిరేక కార్యక్రమంలను ముఖ్తా కంఠంతో ఖండించారు . గత ప్రభుత్వ ఎమ్మెల్యే మరియు మంత్రిని ప్రశ్నించిన వ్యక్తిగా గుర్తింపు ఉన్న

శివాజీ రాజకీయంగా ఉన్నతమైన పదవిలో ఉండాలని మండల ప్రజలు కోరుతున్నారు.

తెలంగాణ ఉద్యమంలో జస్టిస్ శ్రీ క్రిష్ణ కమిటీ నీ కలసి తెలంగాణ కు జరుగుతున్న అనాయ్యం పాలమూరు లో పారుతున్న క్రిష్ణ నది నీళ్ళ పంపకం పై వినతి పత్రం ఇచ్చారు. అంతటి తో ఆగకుండా తన కుల వృత్తిని కొన్నసాగిస్తూ.. వస్తున్న కొద్ది పాటి ఆదాయంలో కోంతమేర సామాజిక సేవ కార్యక్రమంలకు స్వీకారం చుట్టారు. కరోనా కష్ట కాలంలో పేద ప్రజలను గుర్తించి వారికి నిత్యావసర, సరుకులు పంపిణీ చేసిన గుర్తింపు తెచ్చుకున్నారు. మండల ప్రజలతో మెప్పు పొందారు. అప్పటి హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఫోన్ చేసి అభినందించిన సందర్భం ఉంది. అలాగే పర్యావరణా పరిరక్షణ కోసం ఉడత సహయంగా మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసి, ప్లాస్టిక్, కవర్లు నిషేధించాలని ప్రజలకు అవగాహన కోసం తన కులవృత్తిలో భాగంగా మోతుకు ఆకులతో వ్యాపారం చేశారు.కరోనా కష్ట కాలంలో పరిశుద్ధ కార్మికులు అందించిన సేవలు గుర్తించి వారికి గ్రామంలో సన్మానించారు. మహాత్మాగాంధీ విగ్రహం పాక్షికంగా దెబ్బ తినడం గుర్తించి మరమ్మతులు చేయడం అభినందనీయం ఒక గ్రామంలో డయాలసిస్ తో బాధపడుతున్న వ్యక్తి ని చూసి మానవత్వం తో స్పందించి దాదాపు 16 వేల రూపాయల మందులు మరియు ఇంజక్షన్లు







అందజేసి అపద్భవడిగా కోనియడరు. మరియు కాకునూర్ కేశంపేట మధ్య రోడ్డు రైతు లకు ఇబ్బంది గా మారిన విషయం తెలుసుకొని గుంతలను సోంత డబ్బు లతో మట్టి తో పూడ్చి రహదారి ప్రజలతో "శభాష్" అనిపించుకున్నాడు. పర్యావరణం ప్రేమికునిగా పేరు ఉన్న శివాజీ ని గ్రామ ప్రజలు అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుట కోసం నడుము బిగించి ఉద్యమాలు, నిరసన కార్యక్రమాలు చేస్తు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళు తున్నారు. భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు బండి సంజయ్ మరియు ఎంపీ అరుణమ్మ ఆశీస్సులు తో పార్టీ కోసం పనిచేస్తూ హిందూ ధర్మం, ప్రజల శ్రేయస్సు, విద్య ,ఉద్యోగం, ఆరోగ్యం, త్రాగునీరు ,సాగునీరు కోసం నిరంతరం పోరాడుతానని **మేజర్ న్యూస్‌తో** తెలిపారు.



## ముగిసిన జిల్లా బాలికల ఖోఖో శిక్షణ శిబిరం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26) : మండల పరిదిలోని గట్టుఇప్పల పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 43వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఖోఖో ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనుటకు రంగారెడ్డి జిల్లా బాలికల జట్టుకు ఈ నెల 19వ తారీకు నుండి 27వ తారీకు వరకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 19 మంది క్రీడాకారిణిలు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభను చూపి జిల్లాకు పథకాలు తీసుకురావాలని పాఠశాల ప్రదానోపాధ్యాయులు రాములయ్య, గ్రామ నాయకులు రేణురెడ్డి క్రీడాకారిణీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రేణు రెడ్డి, రమేష్ , పరమేష్, పిడి సతీష్ , కోచ్ హైమద్‌లు తదితరులు పాల్గొన్నారు.

## 43వ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు వెల్జాల్ విద్యార్థుల ఎంపిక



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 26) : ఈ నెల 13వ తారీకు సరూర్‌నగర్ స్టేడియంలో రంగారెడ్డి జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన జూనియర్ ఖోఖో బాల బాలికల ఎంపికలలో వెల్జాల్ పాఠశాల క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో బాలికల జట్టుకు కె స్పందన, ఏ భవాని ఎంపికయ్యారు. ఈ నెల 28 నుండి 30 వరకు మహబూబ్ నగర్ జిల్లాలో జరుగు 43వ రాష్ట్ర స్థాయి జూనియర్ ఖోఖో ఛాంపియన్ షిప్ వెల్‌జాల్ పాఠశాలకు చెందిన విధ్యార్థులు పాల్గొంటారని పి పరమేష్ తెలిపారు. రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన విధ్యార్థులను పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు నసీమ, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.